నిను స్పృశియింపలేదు; జననీ జనకు ల్వసియించు గేహ మీ
వని నెటనున్నఁగాని తడవంబనిలే దిఁక నిన్నుఁ జేర్చెదన్; 16

ఉ. కాని మఱొక్క ప్రశ్న యడుగందలకొంటి, నభీష్ట మైనచో
దాని వచింపుమీ యనినఁ దన్వియు నేను కృతజ్ఞతాంజలిన్
మానక విన్నవింతు ననుమాటకు నెంతయు సంతసించి యో
చాన నిశీథినిన్ మలలచక్కిని గొబ్బిలఁ దోలనేలకో? 17

తే. తెలుపుమా యనఁ జిత్తమ్ము కలఁకదేఱి
గొబ్బికదుపులు వోవుట, వట్టువాఁగు
చెట్టు పుట్టలు వెదకుట, చెలియ యొంటిఁ
జింత మ్రాన్పడి యుంట వచించె నంత ; 18

ఉ. ఆమృదుముగ్ధ మైన వచనామృతముం దమిదీఱఁ గ్రోలి, యే
మేమొ మఱిం దలంచుచు నహీనవిలాససుధాబ్ధిపూరమం
దా మతిమంతుచూడ్కికనయంబు మెఱుంగులు తెప్ప వేయఁ బ్రే
మామహితాంతరీపమున మై సొగియ న్విహరించు చిట్లనున్;

తే. అసితసూత్రంబులం గూర్పఁ బసలుగుల్కు
మంచిముత్యాలసరములు మదికినచ్చుఁ
గన్యకాచూర్ణకుంతలాగ్రములనుండి
తొలఁకు వర్షాంబుబిందుల చెలువుఁ గనఁగ ; 20

తే. వానజల్లుల వలువలు మేను దడిసి
నీరుఁ జిల్కు నొయారంపునీరజాక్షి
తియ్య తేనియసోనలఁ దిరుగుచున్న
చైత్రమాసపువనలక్ష్మి సొరుఁగేరు ; 21

యోఁగుచుండె గమ్యస్థలస్మృతియలేక
దైవ మీడ్చెడు కాననస్థలులకెల్ల ; 32

శా. తాలున్ అప్పలు కంటకంబులుతృణాగ్రంబుల్ పదాబ్జంబులన్
డీలంజేయ, నహస్కరుండు నడిమింటింజేరి తీండ్రింపఁగం
గాలుంబెట్టఁగలేక, కాంతుకయి యిక్క ట్రొయ్యుకోకింబలెన్
రోలంబాలక చెట్టునీడఁ బడి యాక్రోశించుఁ బేరెల్గునన్; 33

ఉ. కాంతుఁడ యెట్లుపోయితివి కానల నవ్వడనాడి, సంజ కీ
ప్రాంతము చేరవత్తునని పల్కియుఁ బ్రేమరసార్ద్రచిత్త ని
ట్లింతయుఁ గష్టపెట్ట మది యెట్లుసహించె; శిరీషపేశల
స్వాంతులు నిట్టివంత గుఱుపం దలపెట్టుట పాడియేయెటన్ ;

చ. విరహ మనార్తిదాయకము వీడక నిందలపోయుట న్మనో
హరుఁడు, కఠోరకంటకసమాకులమైన గులాబిపూఁబొదం
జేరఁబడి మంచుతుంపరలు జొబ్బిలు పుష్పముఁగాంచురీతి; ప్రే
మరసనిషేవణాత్మకుల మానసము ల్మధురంబులెయ్యెడన్; 35

క. జనకుని నిర్యాణంబును
నినుఁగాంచుటయుం దలంప నిదుర నెవేవో
గనఁబడుచు మాయమయ్యెడు
మనోహర విచిత్రపాళిమాడ్కిం దనరున్ ; 36

చ. తెలియఁగనైతి మద్ధృదయదేశమునం దిటువంటి వింత శ
క్తులుజనియించునంచుఁ గొలఁదుల్గనఁజాలకయుంటినే మొపూఁ
గలికయు భావివిస్ఫుటవికస్వరతం గని సౌరభంబు ని
చ్చలుఁ జిలికింతునంచెటుఁగఁజాలునెచైత్రము డాయునంతకున్;

